# వేడి వేడి పెసరట్లు

'శఠగోపం ఎవరో వచ్చారు' అంది పరమేశ్వరి భర్తకి కాఫీ అందిస్తూ.

'ఏముందీ? డబ్బున్నవాడిని చూస్తే ప్రతీ వాడికీ లోకువ అనుకున్నాడు ముష్టివాళ్ళతో ముష్టియుద్ధం చేసే లక్షాధికారి రంగనాథం. 'నేను ఇంట్లో లేనని చెప్పలేకపోయావ్?' అని నాలుక కరుచుకొన్నాడు. ఏంచేస్తారు మరి? మనస్థితికి బానిసలూ పరిసితికి వారసులూ అయిన మానిసులు ఎన్ని నాటకాలయినా ఆడాలిమరి. అయిదుగంటలు దాటేక ఆఫీసర్లు కబురంపిస్తే అసిస్టెంట్లు సాధారణంగా ఇంట్లో ఉండరుకదా! హఠాత్తుగా బంధువులొస్తే అప్పటికప్పుడు ఆడాళ్లు ఇంట్లోకి రారుగదా! అలాగే రంగనాథం కూడా సుమతియై 'కప్పలు పదివేలు చేరు' అని భయపడి, 'చప్పున తలుపేసుకొన్నాడు.'

అయితే 'రంగనాథంగారు ఉన్నారా?' అంటూ ఒకనాడు ఒక 'అనాథం' పొద్దున్నే వచ్చి లేడని వినికూడా పాదిక్కాదాకా ఉండి వెళ్ళిపోయాడు. అంతసేపూ రంగనాథం యింట్లో లేడుగాని పెరట్లో ఉన్నాడు. తరవాత తెలిసింది ఆ మనిషి తన స్నేహితుడు జగన్నాథం పంపిన మనిషనీ—తను అయిదేళ్ళకిందట యిచ్చిన అయిదువందలూ వడ్డీతో సహా తెచ్చాడనీ. 'అరె!' అనుకున్నాడు రంగనాథం. ఆ మర్నాడే ఆ జగన్నాథం హుషారుగా షికారుగావెళ్ళి కారుకిందపడి 'ఠా' మన్నాడు. 'అయ్యో!' అనుకున్నాడు రంగనాథం. 'ఈ లోకంలో నీ ఋణం అప్పుడే తీరిపోయిందా మహాత్మా!' అని కాదు, 'ఈ లోకంలో ఇక నీ ఋణంతీరదా దురాత్మా!' అని. అందుకనే ఆతరవాత ఎవరువచ్చినా, రంగనాథం నిజంగా యింట్లో లేకపోయినా 'ఇంట్లో లేరు' అని చెప్పడానికి ఆట్టే సాహసించలేరు ఆ యిల్లాలు.

'పొద్దుటే పట్టిన చినుకులూ, పొద్దుటే వచ్చిన మనుషులూ ఒక పట్టాన వదలరంటారు. ఎవడా బడుద్దాయి?'

'ఏమో, బడుద్ధాయో, గడుగ్గాయో నాకు తెలీదు - వెళ్ళి చూడండి'

రంగనాథం పంచె కొంగుతో మూతి తుడుచుకు ఇవతలి కొచ్చాడు.

'రూపాయి ఏడు కొన్లకి నయాపైసలెన్ని?' అని అడిగితే చెప్పకుండా జవాబు చెప్పే ఆవ్యక్తి నుదురు అతను ఎవరో స్పష్టంగా చెబుతోంది.

అతని వ్రేలాడిన ముఖం 'నేను బీదవాణ్ణి' అని చాటి చెబుతోంది.

అతని పిలకమాత్రం 'నాలో యింకా అహంకారం చావలేదు సుమా!' అని నిలబడివుంది.

ఆ బ్రాహ్మడు ఎంతో చనువుగా నవ్వుతూ నమస్కారంచేసి,

'తమ పేరు వినడమేగాని దర్శనం చేసుకోలేదు...' అన్నాడు.

## అవసరాల రామకృష్ణరావు

'....నేనూ ప్రస్తుతం మీదర్శనం చేసుకోడమేగాని పేరు వినలేదు' అన్నాడు రంగనాథం 'దయచేస్తారూ?' అనే భావంతో.

'నా పేరా? శఠగోపం అంటారండి; ఇంటి పేరేమో పంగనామాల వారు'

'బాగుంది. బాగుంది.'

'చూడండీ. తమంత ఉదారులూ దానశీలురూ లేరని విన్నాను...'

'అవునవును. మీ అంత భట్రాజులూ, వంది మాగధులూ లేరని నేనూ విన్నాను...' అన్నాడు రంగనాథం లేచి నుంచుని 'ఇక చాలా?' అన్నట్టు. ఆచారి ఏమాత్రమూ చలించలేదు, 'ఇలాంటివి నాకో లెక్కా?' అన్నట్టు. మరింత నిమితంగా కూచుని ఒకింత నవ్వు హెమ్ముచేసి సవినయంగా అన్నాడు:

'ఏమండీ మీ చేతిలో ఎముకే లేదుటా!'

'అవునవును! మీ నాలిక్కి నరమే లేదుటా!' అనేశాడు రంగనాథం. అంటూ తన తెలివికి తనే నవ్వేశాడు. ఆచారి గట్టిగా నవ్వేశాడు.

'ఇంతకీ మీరొచ్చిన పనీ...'

'...అదే మనవిచేసాను... మాది మాయవరం అగ్రహారంలెండి...మా తాతగారు నలభైఏళ్ళు అక్కడే దివాను వెలిగించారు. అయితే అదే సంస్థానంలో నాలుగేళ్ళు జవాను వెలిగించే ప్రాప్తమయినా మాకు లేదనుకోండి. 'యింటిపేరు మిరియాలవారు ఇంట్లో అందరికీ దగ్గు,' అన్నట్టయింది మా బతుకు...నోటికి నాలుగు వేదాలూ వచ్చినా నోట్లోకి నాలుగు వేళ్లూ వెళ్ళనట్టయింది మా పని...'

'మీ పని బాగానే ఉంది గాని నాకవతల పనుంది...'

'బాబ్బాబు...బీదవాణ్ణి...వండకపోయినా చెంబు నున్నగా తోమడం అలవాటు పడ్డవాణ్ణి...పిల్లలవాణ్ణి...అబ్బాయి వయసులో ఉన్నాడు...వాణ్ణి ఒక యింటివాణ్ణి చేద్దామనీ...ఎంతో కాదు...ఒక్క పద్నోటు మీకీదానం ఒక లెక్కలోది కాదు...మీ పేరు మీదుగా ఒకయిల్లు నిలబడుతుంది.'

'అవునవును...ఒకయిల్లు నిలబడుతుంది. ఒక చిన్నదాని గొంతుక కొయ్యబడుతుంది...వంశం అభివృద్ధి అవుతుంది...తగిన పోషణలేక ఆ పిల్లలందరూ నన్ను తిట్టుకుంటారు...మీలాంటివాళ్ళు లేకపోతే భారతదేశం జనాభా నలభైకోట్లు ఎలా అయింది మరీ"...వెళ్ళెళవయ్యా...బట్టతలకి పాయలు తీస్తావ్...వెళ్ళెళ్ళు.'

'అమ్మమ్మా! మీరే అలాఅంటే ఎలా? దొరలందరికీ తలలాంటివారు...'

'...యాచకులందరికీ నాయకుడిలాంటి వాడివి...దయచెయ్యి...'

ఆచారి మళ్ళీ నవ్వేశాడు.

'ఏమో అనుకున్నాను...మీరు మంచి పండితులుకూడానే! భలే...మాట అంటే మాట...'

'అదిగో, మళ్ళీ పొగడ్డం ప్రారంభించావ్

నంజనగూడు పండ్లపొడివారి
జ్వరేగ్
సకల జ్వరములను అద్భుతముగా నివారించును.
క్యాటలాగ్ ఉచితము
సోల్ ఏజంట్లు: యునైటెడ్ కన్సర్న్, మదరాసు-1.
బ్రాంచీలు: హైదరాబాదు & విజయవాడ

# ★ వేడి వేడి పెసరట్లు ★

నాకు ఈ ముఖప్రీతి మాటలంటే అతి అసహ్యమని నీకింకా తెలియలేదా?'

'అదే ఆశ్చర్యమనిపిస్తోంది.... ఈ పొగడ్తలు చూస్తే నాకూ మా చెడ్డ ఒళ్ళు మంట సుమండీ! అవి ఆశించను, పోషించను...'

'ఆ నీ మొహం వాలకం చూసి నిన్ను పొగిడేదెవడు గాని...' అనుకున్నాడు రంగనాథం.

'అందర్నీ అడిగినట్లే అబ్బాయి విషయం మిమ్మల్నీ కదిపి చూశాను. అంతే... దానికేం గాని... నిజం చెప్పవలసివస్తే... మీ దగ్గిర కూచుని ఓ అరగంట సరదాగా మాటాడి వెళ్ళాలని ఉంది... మీకు ఇబ్బంది లేకపోతేనే... మీ శెలవయితేనే...'

నిజంగానే అవాళ రంగనాథం బంగారం కొట్టుకి వీక్లీ శెలవు. రేడియో దగ్గిర ఓ గంట కూచుంటే అనవసరంగా ఒక అరయూనిట్ కరెంట్ వేస్టు. వీడికెలాగా తిను దమ్మిడీ ఇచ్చేదిలేదు. కానీ ఖర్చులేని కాలక్షేపం ఇందులో నష్టమేముంది?

'కూచోండి' అన్నాడు రంగనాథం.

'అలాగే, ఇక నేను లేచినట్టే' అనుకున్నాడు ఆచారి. పైకిలా అందుకున్నాడు:

'ఈ పొగడ్తలపై తమకింత విరక్తి కలిగిందేం? కారణం ఏమంటారూ?'

'లేకపోతే ఏమిటండీ... గుమ్మం ఎక్కినవాడల్లా "తమరు ఇంద్రులూ చంద్రులూ" అని చంపేస్తూంటే... అయితేనేం లెండి వాళ్ళనీ ఏమీ అనలేం. లోకం లోభమే అలా ఉంది. వంకాయముచికలాంటి పాపాయినయినా బంగారు పిచిక అంటే గాని అన్నం తినదు... చూడండి, చిన్న పిల్లలు ఎప్పుడూ "నేను మంచి వాణ్నేనా?" అని అడుగుతూ ఉంటారు. "నువ్వు మంచి వాడివే" అని బలవంతాన అనిపించుకుంటే గాని వాళ్ళకు తోచదు. చిన్న మనసుగల చాలామంది పెద్దవాళ్ళ మనసు కూడా "నేను మంచివాణ్నేనా?" అని ఎప్పుడూ ఎదుటివాణ్నే ప్రశ్నిస్తూ ఉంటుంది. దానికి "అవును" అని ఎవరు జవాబు చెబుతారో వాళ్ళకోసమే ఎప్పుడూ వెతుకుతూ ఉంటుంది. వాళ్ళనే దగ్గరకు చేర్చుకుంటూ ఉంటుంది. ఏం లెక్చరులా ఉందా?'

'లేదు లేదు "మిక్స్చరు"లా ఉంది. మీ మాటలు ఆలోచనలు రేకెత్తించేవిగా ఉన్నాయి. మీరు చెప్పిన ఈ వేడి వేడి పెసరట్లు అందరికీ ఇష్టమే. అవి మీకెందుకు ఇష్టంలేక పోయాయా, ఎలా ఇష్టం కలుగ చెయ్యాలా అనే ఆలోచిస్తున్నాను.'

'ఏమిటేమిటీ?'

'అబ్బెబ్బే, ఏం లేదు... మీరు చెప్పింది నూటికి నూటఏభైపాళ్ళు నిజం.'

ఆచారి ఈ మాట రంగనాథంకి "పత్యపు నోటికి పచ్చడిబద్ద"లా అనిపించింది. అవతల మనిషి అతని కెంతో ఆప్తుడయి పోయినట్టు భావించసాగేడు.

'మా బాగా చెప్పేరండీ! ఇక ఈ ఆడాళ్ళున్నారే వీళ్ళంత ముఖస్తుతి ఆరాధకులు వీళ్ళు గాని మరొకళ్ళు లేరు... ఒకొకతె వండుతుందీ... బటాణీ గింజ మొదలు బత్తాయిపండు వరకూ అన్నిరకాల స్వరూపాలూ ఉంటాయి అన్నంలో... అసలో కూర వేస్తే అరవై మైళ్ళ స్పీడులో అటూ యిటూ పరిగెడుతుంది... పచ్చడి నోట్లో వేసుకుంటే పళ్ళు గళ్ళు పడతాయి. నాలిక చీలిక అవుతుంది. అయినా ఇంతబాగా వండీ "ఎలాఉంది వంటా?" అంటూ అడుగుతారు.

"చూడూ... నలుడికీ భీముడికీ ఆడ వేషాలు వేసి పగటుకట్టిన స్వరూపం కూడా నీ ముందుకు రావడానికి జంకుతుంది... అంటే నీవెంటే ఉండాలి, తింటే నీ వంటే తినాలి!" అనాలి. బాగుందా? అందుకనే అది అతియుక్తి అయినా అతిశయోక్తిగా ప్రదర్శించి ఆడవాళ్ళ హృదయాలు చూరగొంటారు మొనగాళ్ళయిన మొగవాళ్ళు.'

'ఆడవాళ్ళ హృదయం అంటే జ్ఞాపకం వచ్చింది... నిన్న మావాళ్ళ యింట్లో చిన్న తమాషా జరిగింది... చెపా వినండి.

మావాళ్ళపిల్ల ఒకతె ఉందిలెండి. పిల్లేమిటి బాగా పెద్దదే. మొగుడు చిన్నప్పుడే బాగా ఆస్తివదిలి పోయాడు. మొగుడు పోయాడు కనక డబ్బే దైవంగా ఆరాధించింది. ఆ పతివ్రత. ఆవిడకి వరసకి మరిదియైన కుర్రాడొకడికి ఎస్సెస్సెల్సీ పరీక్ష ఫీజు కట్టడానికి పదిహేను రూపాయలు కావలసి వచ్చాయి. అడుగుతే ఆవిడ ఇవ్వదని వీడికి తెలుసు. పొగుడుతే ఇస్తుందేమో! ఫీజు కట్టడానికి ఇంకా వారంరోజులే టైముంది. ఏం చెయ్యాలి?

ఒకనాడు ఆవిడ బిందె పట్టుకుని ఒంటరిగా నూతికి వెళుతూంటే వీడు వెంటబడాడుట.

టెంక తినేసిన మామిడిపండులాఉన్న ఆవిడముఖాన్ని పూర్ణచంద్రుడికి ఎలా పోల్చడం? ఈ ఏకాక్షిని 'ఏణాక్షీ' అని ఎలా సంబోధించడం? ఆడదానిదయ సంపాదించాలంటే ఆమె పట్టుకున్న పాత్ర దగ్గిర్నుంచీ వర్ణించాలని 'సతీ హృదయమూ, వశీకరణమూ' అనే పుస్తకంలో మావాడు చదివేడుట. ఇవాళ్టికా బిందె వర్ణిద్దాం. రేపట్నుంచి కళ్ళు మూసుకుని తక్కినవి పొగడవచ్చు" అనుకున్నాడు. అంతే ఆలస్యం చెయ్యలేదు.

"చందమామలా తెల్లగా మెరుస్తూ ఆబిందె ఎంతబాగుందీ! నున్నని పచ్చని బిందెమీద దక్కిన సూర్యకిరణాలు పడుతూంటే కవి హృదయంచూస్తూ ఊరుకోగలదా వదినా? పచ్చని పువ్వులు విచ్చినట్టు ... బంగారునీరు చిందినట్టు ... ఈ బిందె ... ఈబిందె ... ఈబిందే అందాన్ని వర్ణించడానికి నాకు మాటలు రావడంలేదు వదినా!"

"అలా చెట్టుచాటుకి రా మరిదీ!" అందామె. మనవాడు విజయగర్వంతో ఆమెవెంట పడాడు.

"ఎంత సౌందర్యారాధకుడివి నువ్వు మరిదీ! నీకు దీనికి చిన్న బహుమతి ఇవ్వనా?" అందామె మనవాడు అతిగా సిగుపడిపోయి బొటనవ్రేలితో నేలనురాస్తూ "మీయిష్టం" అన్నాడుట.

"నాకంటె నాచేతిలోఉన్న బిందే నీకు అందంగా తోచిందా? గుడ్డివాడా? నీకు దీనికి బహుమతి ఏమిటో తెలుసా?"

వీడికదేమిటో తెలియలేదు. ఎంచేతంటే స్పృహ తప్పింది! కారణమేమిటంటే ఆవిడ ఆబిందెతో చేతికొద్దీ వాడినెత్తిన ఠక్కున మొట్టడమే!

రంగనాథం పకపక పావుగంటవరకూ నవ్వేడు. 'కొంచెం మంచి తీర్థం యిప్పించండి,' అన్నాడు ఆచారి. రంగనాథం లోపలికివెళ్ళి స్వయంగా పట్టుకొచ్చాడు. మంచినీళ్ళు కాదు. చెరుకు పానకం! 'అలా దారికిరా' అనుకున్నాడు ఆచారి.

'మీకు చాలా శ్రమయిచ్చాను' అంటూ ఆచారి దాన్ని అనుగ్రహించాడు.

'శ్రమకేముంది? ఏదో సరదాగా కబుర్లు చెప్పుకుంటున్నాం... అంతే గదా... మీరు గమనించారో లేదో, ముఖస్తుతుల్ని ఇంతగా ఆదరించే ఇందరు మనుషులున్నంత కాలం నిజం ఎవరికీ యిష్టముండదు సుమండీ!

## సభ్యత

"ఈ కథ అచ్చువేయటానికి వీలు లేదు. కథానాయిక నగ్నంగా ఉందని ఒకచోట వర్ణించారు. అది సభ్యం కాదు," అన్నాడు ప్రచురణకర్త.

"ఫరవాలేదండి. ఆవిడ పశ్చాత్తాపంలో మునిగిపోయిందని ఆతరవాత పేరాలో రాశాను," అన్నాడు రచయిత.

అంచేత తెలివైన కోడళ్ళు అత్తగార్ల మూర్ఖపు పట్టుదలలకీ, మూఢ ఆచారాలకీ ఎప్పుడూ ఎదురుగుండా విసుక్కోరు. అత్తగార్లకి సాధారణంగా ఆచారంలోని శుభ్రం అనే ఉద్దేశం శుభ్రంగా వదిలేసి ఆచారానికి జరిగే ప్రచారంమీద మోజు ఎక్కువ కాబట్టి..."నిష్ఠనియమాల్లో ఆచార వ్యవహారాల్లో మా అత్తగార్ని మించిన వారున్నారూ?" "మా అత్తగారూ, మహా మంచి వారూ" అని లౌడ్ స్పీకర్లలో పాడుతూంటారు. ఆ మాత్రం మాట మంచికే... ఒక పూటయినా వండిపెట్టక పోయినా... "మా కోడలంత మంచిది లేదు" అని ఆ అత్తగారికి అనిపిస్తూ ఉంటుంది.

ఒక్క మాట చెప్తాను వినండి ఆచారిగారూ! మా రాజులకే కాదు, ఏ రోజులలోనయినా మనుషులందరికీ భట్రాజులంటే మోజు. "నే చెప్పింది బాగుందా లేదా?" అంటే "ఓ ఫస్టూ! అమోఘం" అనేవాళ్ళు ఎవరికైనా మంచివాళ్ళు. గొప్పవాళ్ళకే కాదు ఈ డబ్బు జబ్బు అందరికీ సామాన్యమే. మిమ్మల్ని ఎక్కువ సేపు కూచోపెట్టేశాను. ఏమనుకున్నారో...ఏమయినా మీ దయ వల్ల నేనీ మోహంలో పడలేదు సుమండీ... మన గొప్ప మనలో ఉండాలిగాని ఒకరు వేలెత్తి చూపుతేగాని లేదా? అలా పొంగిపోతే లొంగిపోతే ఇంత మేడ ఎలా కట్టించా ననుకున్నారు?"

ఆచారి చేతులు నలుపుకుంటూ లేచాడు.

'మీకు చాలా శ్రమ కలిగించాను... అయితేనేం లక్షలు విలువచేసే అనుభవాన్ని గడించాను...మీరు అన్యథాభావించకపోతే ఒక్క ముక్క అనేసి వెళ్ళిపోదామని...'

'ఎంతమాట! శెలవియ్యండి'

'మీరలా తప్పు పడితే నేనేం చెయ్యను మరి! బీదముండావాణ్ణయినా బెరాగి టిక్కట్టుమీద దేశాలన్నీ చూశాను. తీర్థాలన్నీ దర్శించాను...పండితుల్ని కలుసుకున్నాను...గ్రంథాలన్నీ తిరగేశాను కాని... కాని పొగిడితే లొంగిపోని వాడు నాకెక్కడా కనిపించలేదు ఇక్కడతప్ప...ముఖస్తుతికి మూర్ఛపోనివారు మీరు...మీరొక్కరే...ఇవాళ నా జన్మ తరించింది. వంద రూపాయిలనిధికోసం వచ్చాను. అమూల్యమైన పెన్నిధి దొరికింది.మరిచాలు...నాకు శెలవిప్పించండి.'

రంగనాథం బుగలు ఎఱుపెక్కాయి కన్నులు మెఱుపెక్కాయి.

అతడు లోపలికివెళ్ళి అయిదునిమిషాల్లో తిరిగివచ్చాడు.

'ఇందండి...ఈ నూరు రూపాయల నోటు తీసుకోండి...మీ అబ్బాయికి పెళ్ళి చెయ్యండి...'.

'మిమ్మల్ని కలుసుకున్నాను, అదే పదివేలు...నన్ను వెళ్ళనివ్వండి'.

'అలా కాదు ఇది ఉంచండి...పెళ్ళిఖర్చు అంటే మాటలా! ఏదో యిచ్చానని పుచ్చుకున్నారనీతప్ప...' ఆచారి నోటు అందుకుంటూ అన్నాడు:

'ఎంతమాట! మీలాంటివారు ఇస్తే... పుచ్చుకోకపోతే నొచ్చుకోరూ? సరే ఇవ్వండి...వస్తానుమరి...మాఅండిఅబ్బాయి పెళ్ళికి తప్పకరావాలి...నా పేరు...పంగనామాలకొతగోపం...మీరు...మరచిపోవా అన్నా మరచిపోలేరులెండి ఒసాను.' ★



"కలువ - కన్య"
చిత్రకారుడు: కేతిపేడి భాస్కరరావు.